# Online Ph.D. (Part-time) viva-voce exam inaugurated by Prof. T. Anuradha, Hon'ble Vice- Chancellor I/c at Dravidian University

06.06.2020

The first online Ph.D. viva-voce examination via GOOGLE MEET has been held on 06.06.2020 in the premises of Harappa Bhavan as per teh UGC Guidelines, 29.04.2020. Mr. B. Varaprasad, Ph.D. (Part-time) Research Scholar, Department of Education & HRD has presented and defended his research work on "Patterns of Cognitive Styles, Aggression and Academic Achievement among B.Ed. Trainees". He has completed his research work under the guidance of Prof. D. Srinivas Kumar, Dean of Academic Affairs, Dravidian University.

The External Examier, Prof. T. Swarupa Rani, Dean, Faculty of Education, Acharya Nagarjuna University, Guntur has conducted the online viva-voce examination from Guntur. The faculty members present during the viva-voce include Prof. J.V. Satyavani, Dr. S. Vijaya Vardhini, Dr. R. Yasoda, Mrs. V. Mercy Jyothi, Prof. Ch. A. Rajendra Prasad, Prof. B. Tirupati Rao, Dr. R. Dyvadatham, Dr. S. Kareemulla. Also, it has been observed online by Prof. T. Anuradha, Vice-Chancellor (I/c), Prof. M. Doraswamy, Prof. V. Kiran Kumar, Dr. A. Kishore and others.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో "ఆన్‌లైన్ పిహెచ్.డి వైవా పరీక్ష"

తేది: 06.06.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆన్‌లైన్ పిహెచ్.డి వైవా వోస్ పరీక్షను మొట్టమొదటి సారిగా ప్రారంభించారు. శనివారం వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ గారు ఎడ్యుకేషన్ విభాగంలో పిహెచ్.డి వైవా వోస్ పరీక్షను ప్రారంభించారు. ఎడ్యుకేషన్ విభాగం ఆచార్య డి.శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో "ప్యాటర్న్స్ ఆఫ్ కాగ్నిటివ్ స్టైల్స్, అగ్రెషన్ అండ్ అకడమిక్ అచీవ్‌మెంట్ అమాంగ్ బి.ఎడ్ ట్రైనర్స్" అన్న అంశంపై బి.వరప్రసాద్ పిహెచ్.డి పరిశోధన చేస్తున్నారు. దీనికి సంబంధించిన వైవా వోస్ పరీక్షను ఎడ్యుకేషన్ విభాగంలో గూగుల్ మీట్ ఫ్లాట్‌ఫాంలో ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా.ఎస్.విజయవర్ధిని గారి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ పరీక్షకు సంబంధించిన ఎక్స్‌పర్ట్ ఆచార్య టి.స్వరూపారాణి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి ఆన్‌లైన్‌లో పాల్గొనగా పరిశోధక విద్యార్థి, రీసెర్చ్ సూపర్‌వైజర్లు వర్శిటీ నుండి పాల్గొన్నారు. అదేవిధంగా ద్రవిడ వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ గారు తన ఛాంబర్ నుండి వైవా వోస్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి సారిగా ఆన్‌లైన్ పిహెచ్.డి వైవా వోస్ పరీక్షకు మంచి స్పందన వచ్చిందని అన్నారు. ప్రస్తుత కోవిడ్–19 వైరస్ వ్యాప్తి దృష్టా ఆన్‌లైన్ తరగతులతో పాటు వైవా వోస్ పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. వైరస్ వ్యాప్తి తగ్గేంత వరకు ఆన్‌లైన్ తరగతులు, ఆన్‌లైన్ వైవాలు నిర్వహించడంపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. మొదటి సారిగా నిర్వహించిన ఆన్‌లైన్ వైవా వోస్ పరీక్ష విజయవంతం కావడంతో ఇకపై ఇదే పద్ధతిని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వర్శిటీలో సైతం కాన్ఫరెన్స్‌లు, మీటింగ్‌లను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని దీంతోపాటు కోవిడ్–19 వ్యాపించకుండా సామాజికదూరం పాటించడం, మాస్కులు ధరించడం, శానిటైజర్లు వాడకం లాంటివి ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య బి.తిరుపతిరావు, ఆచార్య సత్యవాణి, డా.దైవదత్తం, డా.యశోధ, డా.ఎస్.చిన్నరెడ్డయ్య, మెర్సీజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.








URGENT